మట్టికుండలకు డిమాండ్

- ఎండలు పెరగడంతో కొనుగోలుకు ప్రజల ఆసక్తి
- విరివిగా అమ్ముడవుతున్న రంజన్లు
- ఇందులో నీరు ఆరోగ్యానికి మేలంటున్న వైద్యులు
- పెరుగుతున్న కూలర్ల అమ్మకాలు



దుకాణంలో విక్రయానికి సిద్ధంగా కూలర్లు



ముథోల్‌లో అమ్మకానికి సిద్ధంగా రంజన్లు

ముథోల్: ఎండలు మండతుండటంతో మట్టికుండలకు డిమాండ్ పెరుగుతోంది. ఇందులోని నీరు చల్లగా ఉండి దాహం తీర్చడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. దీంతో పేదోడి ఫ్రిజ్‌గా పేరుగాంచిన మట్టికుండ (రంజన్) వినియోగానికి ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎలక్ట్రిక్ ఫ్రిజ్‌లు కొనలేని పేదలు వీటిని వినియోగించుకునేందుకే మొగ్గు చూపుతున్నారు.

జోరుగా అమ్మకాలు..

రోజురోజుకూ భానుడు ఉగ్రరూపం దాలుస్తుండటంతో చల్లటి నీరు కోసం మట్టికుండలను ఆశ్రయిస్తున్నారు. ఇళ్లతోపాటు చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు నల్లాలతో ఉన్న కుండలను కొంటున్నారు. ముథోల్ మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ సమీపంలో రోడ్డు పక్కన ఆదిలాబాద్ జిల్లా నుంచి తెచ్చిన రంజన్లు, మట్టికుండలు జోరుగా అమ్ముడవుతున్నాయి. ఒక్కో రంజన్ ధర రూ.150 నుంచి రూ.180 వరకు పలుకుతోంది.

ఆరోగ్య ప్రయోజనాలివీ..

వేసవిలో ఫ్రిజ్ నీరు కాకుండా కుండలో నీరు తాగితే జలుబు, గొంతు వంటి సమస్యల బారిన పడకుండా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. మట్టితో చేసినది కాబట్టి శరీరం డీహైడ్రేట్ కాకుండా చూస్తుంది. కుండలో నిల్వ చేసిన నీరు కావడంతో వడదెబ్బ బారిన పడకుండా ఉంటామని వైద్యులు పేర్కొన్నారు.

కూలర్లకు తగ్గని గిరాకీ..

భానుడి ప్రతాపానికి ఎక్కువ మంది ఇళ్లకే పరిమితం అవుతుండటంతో కూలర్లకు గిరాకీ పెరుగుతుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలు ఇంటి వద్దే ఉండటంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ క్రమంలో కూలర్లకు కూడా గిరాకీ పెరిగింది. వేసవితాపం నుంచి ఉపశమనం పొందేందుకు కూలర్లను కొంటున్నారు. ఏటా వేసవిలో విక్రయాలు పెరుగుతున్నాయని దుకాణాల యజమానులు పేర్కొంటున్నారు.

ఫ్రిజ్ కొనలేక



రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నాయి. ఫ్రిజ్ కొనలేక ఎక్కువ మంది కుండలను కొంటున్నాం. ఇందులో నీరు తాగితే వడదెబ్బ బారిన పడకుండా ఉంటాం.

– ప్రవీణ్, (పిప్రి)

ఆరోగ్యానికి మంచిది



మట్టికుండల్లో నీరు తాగితే ఆరోగ్యానికి మంచిది. అరగంటలో రంజన్‌లో పోసిన నీళ్లు చల్లగా అవుతాయి. ఎండ నుంచి వచ్చి కుండల్లో నీరు తాగితే దాహం తీరుతోంది.

– నాగ్‌నాథ్ పటేల్, రాంటేక్

ఈసారి గిరాకీ పెరిగింది



ఎండలు పెరగడంతో కూలర్లు ఎక్కువగా ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రోజుకు మూడు నుంచి నాలుగు కూలర్లు అమ్ముడుపోతున్నాయి. గతంలో కంటే ఈసారి ఎక్కువ మంది కొనేందుకు వస్తున్నారు.

– సంతోష్, వ్యాపారి

క్లుప్తంగా

రంజాన్ కానుకలు పంపిణీ



కానుకలు అందిస్తున్న శ్యాంసుందర్

లోకేశ్వరం: ప్రభుత్వం సమకూర్చిన రంజాన్ కానుకలను స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ముస్లింలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, మైనార్టీ మండలాధ్యక్షుడు ఖైరొద్దీన్, సర్పంచ్‌లు వెంకట్‌రావు, నాయకులు భోజన్న, శ్యాంసుందర్ ఉన్నారు.

దొరికిన ఫోన్ అప్పగింత

సారంగపూర్: మండలంలోని దేవితండాకు చెందిన రాథోడ్ శ్రీనివాస్ బైక్‌పై నిర్మల్ వైపు వెళ్తుండగా జామ్ గ్రామ శివారులో మంగళవారం అతడికి ఓ స్మార్ట్‌ఫోన్ దొరికింది. వెంటనే శ్రీనివాస్ సదరు ఫోన్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందించాడు. పోలీసులు సదరు ఫోన్‌ను జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ అర్షద్‌దిగా గుర్తించి అతనికి సమాచారమిచ్చారు. పోలీస్‌స్టేషన్ చేరుకున్న అర్షద్‌కు తన ఫోన్‌ను తిరిగి అప్పగించారు. దొరికిన ఫోన్‌ను నిజాయతీగా అప్పగించిన శ్రీనివాస్‌ను ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి అభినందించారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ గజ్జారాం యాదవ్

కుంటాల: రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీపీ అప్పగజ్జారాం యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కుంటాలలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.1,960కు పంటను కొనకుండా దళారులు రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రైతులు చిన్నన్‌రావు, భూమన్న, రాజు, రమేశ్, శేషరావు, రామారావ్ తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్: పట్టణంలోని పంచముఖ హనుమాన్ ఆలయ నూతన కమిటీ కార్యవరాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షుడిగా కల్వకుంట్ల నారాయణ, అధ్యక్షుడిగా జితేందర్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా కిషన్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా మున్సిపల్ చైర్మన్ రాజేందర్, నాయకులు రవీందర్‌రావు, వెంకటేశ్వర్లు, శ్యాంనాయక్ తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో దేవేందర్, లక్ష్మణ్, హన్మంతు, రమేశ్, రాజేశ్వర్, రాజశేఖర్, మనోహర్‌స్వామి, శ్రావణ్, సాయి, గంగాధర్, సాకేత్, నరేంద్రనాథ్, సతీశ్ ఉన్నారు.

ఉపాధి కూలీలకు వేతనం పెంచాలి

లోకేశ్వరం: ఉపాధిహామీ కూలీలకు వేతనం పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పుస్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదికి 200 పనిదినాలు కల్పించాలన్నారు. వారి వెంట ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మురళీమోహన్, ముత్తన్న, దేవేందర్, ప్రసాద్ ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

భైంసాటౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కిసాన్‌గల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి చరణ్‌కుమార్ వంటగ్యాస్ సిలిండర్‌లో మంటలు చెలరేగితే ఎలా ఆర్పివేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు భోజన్న, ప్రబంధకారిణి సభ్యులు నాగేశ్, సిబ్బంది ఉన్నారు.

స్తంభాల తొలగింపు



పనులు పరిశీలిస్తున్న చైర్మన్, నాయకులు

ఖానాపూర్: పట్టణంలో జరుగుతున్న రోడ్డు వైడెనింగ్ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల తొలగింపు ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కౌన్సిలర్ చిన్నం సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ఇబ్బంది పడకుండా రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రత్నాకర్‌రావు, అధికారులు ఉన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విఠల్‌రెడ్డి



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్

కుంటాల: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ అందుతున్నాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కుంటాల మున్నూరుకాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆటంకాలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో పింఛన్లు నెలకు రూ.35 కోట్ల వరకు అందుతున్నాయని అన్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ వి. గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు దేశానికే ఆదర్శమన్నారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయంలో ఆయన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, సింగిల్‌విండో చైర్మన్ సట్ల గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ తుర్పాటి వెంకటేశ్, ప్రదీప్‌కుమార్, సర్పంచ్ సమత, శంకర్‌గౌడ్, ఆత్మ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఐకేఆర్ పీఏ శ్రీనివాస్, రమణగౌడ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల పోషకాహారంపై శ్రద్ధ తీసుకోవాలి



ఖానాపూర్: మాట్లాడుతున్న ఎంపీడీఓ మల్లేశ్



మన్మద్ లో పరిశీలిస్తున్న తహసీల్దార్ సరిత

తానూరు: వేసవిలో చిన్నారుల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి అనానరు. మంగళవారం మండల కేంద్రంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల పోషకాహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల బరువు, ఎత్తు కొలతల వివరాలను నమోదు చేసుకుని పోషకాహార లోపంతో బాధపడే వారిని గుర్తించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, వందన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీవో మల్లేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. మంగళవారం మండలంలోని రాజుర అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆకుకూరలు, బెల్లం, పాలు, కోడిగుడ్లు, క్యారెట్ తినిపించాలన్నారు. సర్పంచ్ చిన్నం లావణ్య, ఎంపీఓ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తహసీల్దార్ సరిత పరిశీలించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎత్తుకు సరిపడ బరువు లేని చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. వారి వెంట ఎంపీడీవో సల్మాన్‌రాజ్, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ హిమబిందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి లబ్ధిదారులకు అందుతున్న పోషకాహారం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ విజయ, అంగన్‌వాడీ టీచర్ సునీత ఉన్నారు.

అంబలి పంపిణీ అభినందనీయం

- ఎమ్మెల్యే రేఖానాయక్



కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం: వేసవిలో అంబలి పంపిణీ చేయడం అభినందనీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో స్పందన స్వచ్ఛంద సంస్థ, సర్పంచ్ బొడ్డు గంగన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా గంగన్నను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు రఫీక్ అహ్మద్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్ తదితరులు ఉన్నారు.

అండగా ఉంటాం

దస్తురాబాద్: మండలంలోని బుట్టపూర్ పంచాయతీలోని చెన్నూర్‌కు చెందిన నరేందుల శివకుమార్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లగా అక్కడ గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబసభ్యులను బీ ఆర్‌ఎస్ నాయకుడు భూక్య జాన్సన్‌నాయక్ పరామర్శించారు. శివకుమార్ మృతి బాధాకరమని అధైర్యపడొద్దని అండగా ఉంటామన్నారు. అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి మృతదేహం స్వగ్రామం వచ్చేలా చూస్తామన్నారు. మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితుడి పిల్లల చదువుకు సహకారం అందిస్తానని భరోసానిచ్చారు. శ్రీనివాస్, రాపర్తి లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, నరేందర్, సంతు, రమేశ్ తదితరులు ఉన్నారు.

కూలీలు ఎండలో పనిచేయొద్దు



రాచాపూర్‌లో మాట్లాడుతున్న ఏపీడీ ప్రసాద్

లక్ష్మణచాంద: ఉపాధిహామీ కూలీలు ఎండల్లో పని చేయకుండా ఉదయం, సాయంత్రం మాత్రమే పనులు చేసుకోవాలని ఏపీడీ ఓస ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాచాపూర్, వడ్యాల్, నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మధ్యాహ్నం ఇళ్లకు వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రోజుకు రూ.272 వచ్చేలా సిబ్బంది సూచించినకొలతల ప్రకారం పనులు చేసుకోవాలన్నారు. ఏపీవో ప్రమీల,టీఏలు దినేష్, నారాయణ, ఎఫ్‌ఏలు శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

ముథోల్: మండలంలోని చించాల గ్రామంలో ఉపాధిహామీ పనులను మంగళవారం ఎంపీడీవో సురేశ్‌బాబు పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటివెలుగు శిబిరం సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ముథోల్‌లో నర్సరీని పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఈవో పవన్‌కుమార్, ఏపీవో శిరీష, టీఏలు, ఎఫ్‌ఏలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ముథోల్: తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏలు మంగళవారం ముథోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించకుంటే ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తామన్నారు. కార్యక్రమంలో వీవోఏల సంఘం అధ్యక్షులు రాజు, కార్యదర్శి కేర్‌బా, కోశాధికారి శ్రీలత, సభ్యులు సారిత, ఓమేశ్వర్, సునంద ఉన్నారు.

పరామర్శ

కుంటాల: మండలంలోని దౌనెల్లితండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు నరేందర్ కుమారుడు పాముకాటుతో మృతి చెందాడు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మంగళవారం మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ హైమద్, బుచ్చన్న, మహేందర్, రమేశ్ తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ఇసుక మేటలు తొలగించరూ..



ఖానాపూర్: మండలంలోని మేడంపల్లి సదర్మాట్ ఆనకట్ట నుంచి చివరి ఆయకట్టుకు సాగునీరు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల ఆనకట్ట పైభాగంలో గైడ్‌వాల్ దెబ్బతిని గేట్ల ముందు ఇసుక మేటలు ఏర్పడటంతో రైతులు పరిశీలించారు. అధికారులు ఇసుక మేటలను తొలగించి పంటలకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: ఉదయ్, సదర్మాట్ జేఈ, సెల్: 91549 51566

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

తానూరు: నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని డీఎల్‌పీవో శివకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీతోపాటు పల్లె ప్రకృతివనం పరిశీలించారు. హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని అందించి సంరక్షించాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీవో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి జలాంసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం

భైంసాటౌన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కట్కం మురళిని భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు మురళి, కళాశాల యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సుభాశ్, సూర్యసాగర్‌ను శాలువాతో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

సారంగపూర్: మండల కేంద్రానికి చెందిన మంగళి రాజేశ్వర్ స్థానికంగా ఓ టైలరింగ్ షాపులో పని చేస్తున్నాడు. హోళీ పండుగ రోజు తన కుమారుడు మహేశ్ బైక్‌పై నుంచి పడటంతో కాలు, చేయి విరిగింది. పేద కుటుంబానికి చెందిన రాజేశ్వర్‌కు స్థానిక నవభారత్ వెల్ఫేర్ యూత్ సభ్యులు తమ వంతుగా రూ.10వేలు సాయం అందించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు భీమలింగం, ఉపాధ్యక్షుడు సయ్యద్ నయీమ్, కార్యదర్శి రియాజ్, కోశాధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	50
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
అలుగడ్డ	20

– నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : దసరా

నారాయణ: శాకుంతలం

బీజేపీ పథకాలు వివరించాలి



మునిపెల్లిలో పథకాలు వివరిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ మండలాధ్యక్షుడు గోవర్దన్ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని మునిపెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో పల్లెపల్లెకు ఓబీసీ–ఇంటింటికీ బీజేపీ అనే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇందులో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రంజిత్, గంగాధర్, లింగారెడ్డి, బాలయ్య, మహేశ్ పాల్గొన్నారు.

‘కంటివెలుగు’ సద్వినియోగం చేసుకోవాలి



పొట్టపల్లి(బి)లో పరీక్షలు చేస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి పంచాయతీలోని పొట్టపల్లి(బీ) గ్రామంలో మంగళవారం కంటివెలుగు వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మణచాంద పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ పలువురికి కంటిపరీక్షలు చేసి దగ్గరిచూపు సమస్య ఉన్నవారికి కళ్లద్దాలు అందించారు. దూరం చూపు సమస్య ఉన్నవారికి కంటిఅద్దాలు ఆర్డర్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వైద్యుడు లక్ష్మణ్, సిబ్బంది శివకృష్ణ, రవీందర్, యాస్మిన్, వనజ పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని మిర్జాపూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ వినోద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజాక్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఎంపీవో మోజంహుస్సేన్, కార్యదర్శి మహేశ్, గజ్జారాం, దీక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పిప్రిలో కంటివెలుగు శిబిరాన్ని తహసీల్దార్ సరిత పరిశీలించారు. వారి వెంట వైద్యులు సందీప్, ఎంపీడీవో సల్మాన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

గొర్రెల పంపిణీపై అవగాహన



కుభీర్‌లో మాట్లాడుతున్న అధికారి విశ్వజిత్

తానూరు: మండలంలోని బెంబర గ్రామ రైతువేదికలో మంగళవారం రెండో విడత గొర్రెల యూనిట్ పంపిణీపై పశువైద్యాధికారి గోపాల్ మహాజన్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గతంలో గొర్రెల పంపిణీ కోసం డబ్బులు కట్టిన వారి వివరాలు సేకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని కుభీర్, చొండి, గొడ్సర, సాంగ్వి, రాజురా గ్రామాల్లో మంగళవారం రెండో విడత గొర్రెల పంపిణీపై పశువైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పశువైద్యాధికారి విశ్వజిత్ మాట్లాడుతూ గతంలో 750 యూనిట్లు పంపిణీ చేయగా.. త్వరలో మరో 750 యూనిట్లు పంపిణీ చేస్తారన్నారు. తహసీల్దార్ విశ్వంభర్, ఎంపీడీవో కవిరాజు, సర్పంచ్‌లు చంద్రకాంత్, దత్తుగౌడ్, అర్చన, యాదవ సంఘం అధ్యక్షులు దత్తాత్రి తదితరులు ఉన్నారు.